# బాజిరెడ్డికి మద్దతుగా తీర్మానాల వెల్లువ



బాజిరెడ్డి గోవర్ధన్‌ను సన్మానించి మద్దతు తెలుపుతున్న విద్యార్థి సంఘం నాయకులు, యువకులు

ధర్పల్లి/ సిరికొండ/ ఇందల్వాయి/ డిచ్‌పల్లి, నవంబర్ 3 : రూరల్ నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాల్లో పలు సంఘాల సభ్యులు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా శుక్రవారం తీర్మానం చేశారు. ధర్పల్లి మండలంలోని దుబ్బాకకు చెందిన శ్రీకృష్ణ యాదవ పెద్ద సంఘం (ఒకటో) బాజిరెడ్డికి మద్దతుగా ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. గ్రామంలోని సంఘ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘ సభ్యులు తీర్మానం చేశారు. తీర్మాన కాపీని బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కోతి శేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ పెండ శేఖర్, ఉపసర్పంచ్ పిప్పెర ప్రతాప్‌గౌడ్, వార్డుసభ్యుడు గోవర్ధన్‌రెడ్డికి అందజేశారు.

సిరికొండ మండలంలోని నర్సింగ్‌పల్లి గ్రామపరిధిలో ఉన్న రాంసింగ్ తండావాసులు ఎస్టీ సెల్ అధ్యక్షుడు దేవీదాస్ ఆధ్వర్యంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. తండాలోని మొత్తం 60 కుటుంబాలు బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేశాయి. కారు గుర్తుకు ఓటేసి బాజిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. తీర్మాన కాపీని సర్పంచ్ మల్లేశ్, వైస్ ఎంపీపీ తోట రాజన్న, సొసైటీ వైస్‌చైర్మన్ ఫిలిప్‌కు అందజేశారు.

ఇందల్వాయి మండల కేంద్రంలోని యాదవ సంఘ సభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతు తెలుపుతూ తీర్మానం చేశారు. కారు గుర్తుకే ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు. తీర్మాన పత్రాన్ని ఎంపీపీ రమేశ్‌నాయక్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సుధాకర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చిలువేరి గంగాదాస్, ఎస్సీసెల్ కన్వీనర్ పాశంకుమార్, సొసైటీ చైర్మన్ చింతలపల్లి గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు. విద్యార్థి నాయకులు, ధనవేందర్ యాదవ్, మహ్మద్ అక్తర్‌తో పాటు 50 మంది విద్యార్థులు బాజిరెడ్డిని ఆయన నివాసంలో శుక్రవారం కలిశారు. బాజిరెడ్డి గెలుపు కోసం కృషిచేస్తామని మద్దతు తెలిపారు.



బీఆర్‌ఎస్ నాయకులకు తీర్మాన ప్రతిని అందజేస్తున్న ధర్పల్లి మండలం దుబ్బాకకు చెందిన శ్రీకృష్ణ యాదవ పెద్ద సంఘం (ఒకటో) సభ్యులు



బీఆర్‌ఎస్ నాయకులకు ఏకగ్రీవ తీర్మానాన్ని అందజేస్తున్న సిరికొండ మండలం రాంసింగ్ తండావాసులు

## బాజిరెడ్డిని గెలిపించాలని విస్తృత ప్రచారం



ఇందల్వాయి తండాలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఇందల్వాయి, నవంబర్ 3 : మండలంలోని ఇందల్వాయి తండాలో ఎంపీపీ రమేశ్ నాయక్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చిలువేరి గంగదాస్ ఆధ్వర్యంలో నాయకులు శుక్రవారం విస్తృత ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరుగుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకే ఓటు వేసి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు శెట్టి బీరీశ్, ప్రధానకార్యదర్శి పులి శ్రీనివాస్, రైతుబంధు సమితి మండల కో–ఆర్డినేటర్ మోహన్‌నాయక్, సర్పంచ్ చందర్‌నాయక్, ఎస్సీసెల్ కన్వీనర్ పాశంకుమార్, సీనియర్ నాయకులు ఆరెట్టి రఘు, గడ్కోల్ శ్రీనివాస్, నాగేశ్, పరశురాంనాయక్, రాములునాయక్, సుధాకర్, చింతల దాసు పాల్గొన్నారు.

## నేటి నుంచి బాజిరెడ్డి ప్రచారం

నిజామాబాద్ రూరల్, నవంబర్ 3 : బీఆర్‌ఎస్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ శనివారం నుంచి రూరల్ మండలంలో ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్నారని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మధుకర్‌రావు, ఎంపీపీ అనూషా ప్రేమ్‌దాస్, జడ్పీటీసీ బొల్లెంక సుమలతా గోపాల్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటలకు ముత్తకుంటలో, 9.30 గంటలకు కొత్తపేట, కొత్తపేట తండా, 10.30 గంటలకు లింగి తండా, 11.30 గంటలకు మల్కాపూర్ తండాలో ప్రచారం నిర్వహిస్తారని వివరించారు. మధ్యాహ్నం 12.30 గంటలకు గాంధీనగర్ తండాలో, 1.30 గంటలకు మల్లారంలో, 3.30 గంటలకు ధర్మారంలో, 4.30 గంటలకు ధర్మారం తండాలో, రాత్రి 8 గంటలకు చక్రధర్‌నగర్ తండాలో ప్రచారంలో పాల్గొంటారని పేర్కొన్నారు. ప్రచారంలో రూరల్ ఎన్నికల ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్ సైతం పాల్గొంటారని తెలిపారు. బీఆర్‌ఎస్ శ్రేణులు ప్రచారంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సాయి వెజిటేబుల్ గ్రోయర్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు

నిజామాబాద్ రూరల్, నవంబర్ 3 : నగర శివారులోని సారంగాపూర్ ఎన్‌సీఎస్‌ఎఫ్ ఆవరణలో సాయి వెజిటేబుల్ ఫ్రూట్స్ అండ్ గ్రోయర్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంస్థ చైర్మన్ కొండెల సాయిరెడ్డి, బోర్డుమెంబర్లు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. సేంద్రియ పద్ధతిలో పంటలు సాగు చేసేలా తమ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బొడ్డు గంగారెడ్డి, కార్యదర్శి మమ్మాయి రాజన్న, సీహెచ్.గంగారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

జక్రాన్‌పల్లి, నవంబర్ 3 : మండలంలోని పుప్పాలపల్లి గ్రామంలో తౌడ కాశమణి ఇల్లు షార్ట్‌సర్క్యూట్‌తో సోమవారం దగ్ధం కాగా ఇంట్లోని వస్తువులు కాలిపోయాయి. బాధిత కుటుంబాన్ని మాజీ ఎంపీపీ, ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇమ్మడి గోపి శుక్రవారం పరామర్శించి రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దావుల పోసాని, సంతోష్, యాటకర్ల దేవేశ్ తదితరులు పాల్గొన్నారు.

## టాయిలెట్స్ నిర్మాణ పనుల పరిశీలన

జక్రాన్‌పల్లి, నవంబర్ 3 : ఎన్నికల నేపథ్యంలో మండలంలోని పుప్పాలపల్లిలో నిర్మిస్తున్న టాయిలెట్లను ఎన్నికల సెక్టార్ అధికారి శ్రీధర్ శుక్రవారం పరిశీలించారు. ఆయన వెవంట సెక్రటరీ రాజేశ్, సిబ్బంది, అధికారులు, నాయకులు ఉన్నారు.

## విద్యార్థినికి సన్మానం



గంగోత్రిని సన్మానిస్తున్న ధర్పల్లి జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్

జక్రాన్‌పల్లి, నవంబర్ 3 : మండలంలోని కలిగోట్ గ్రామానికి చెందిన మార్గం గంగోత్రి జిల్లా కేంద్రంలోని ఉమెన్స్ కాలేజీలో చదువుతున్నది. హైదరాబాద్‌లో ఇటీవల నిర్వహించిన జాతీయ థైబాక్సింగ్‌లో గోల్డ్‌మెడల్ సాధించడంతో గంగోత్రితోపాటు కోచ్ పన్నీరు శ్రీనివాస్‌ను ధర్పల్లి జడ్పీటీసీ సభుడు బాజిరెడ్డి జగన్ శుక్రవారం అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ చేతనా విజయ్‌రెడ్డి, ఎంపీటీసీ జయా గిరిధర్‌గౌడ్, ఉపసర్పంచ్ నాయక రాజు, చిన్నభోజన్న పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్‌లోకి భారీగా చేరికలు



ధర్పల్లి గంగపుత్ర సంఘ సభ్యులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బాజిరెడ్డి



మోపాల్ మండల నాయకులకు..



గన్నారం వాసులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బాజిరెడ్డి జగన్

ధర్పల్లి/ జక్రాన్‌పల్లి/ ఇందల్వాయి, మోపాల్ (ఖలీల్‌వాడి), నవంబర్ 3 : నగరంలోని రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ నివాసంలో వివిధ గ్రామాలకు చెందిన ఇతర పార్టీల నాయకులు శుక్రవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి బాజిరెడ్డి గోవర్ధన్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ధర్పల్లి మండల కేంద్రానికి చెందిన గంగపుత్ర సంఘం సభ్యులు 100 మంది బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్‌తో పాటు ధర్పల్లి సర్పంచ్ ఆర్మూర్ పెద్దబాల్‌రాజ్, బీఆర్‌ఎస్ మండల మాజీ అధ్యక్షుడు నల్ల హన్మంత్‌రెడ్డి, చెలిమెల రంజిత్, గంగపుత్ర సంఘం సభ్యులు, యువకులు పాల్గొన్నారు. మోపాల్ మండలంలోని వివిధ గ్రామాల్లోని ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ధర్పల్లి జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.

జక్రాన్‌పల్లి మండలం కలిగోట్‌కు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు 60 మంది ఎంపీటీసీ జయా గిరిధర్‌గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. బాజిరెడ్డి గోవర్ధన్ వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ చేతనా విజయరెడ్డి, ఉపసర్పంచ్ నాయక రాజు, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు చిన్నభోజన్న పాల్గొన్నారు.

ఇందల్వాయి మండలం గన్నారం గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, ముదిరాజ్ సంఘ సభ్యులు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ధర్పల్లి జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చిలువేరి దాసు, ఎంపీపీ రమేశ్‌నాయక్, ఎంపీటీసీ లావణ్యా రవి తదితరులు పాల్గొన్నారు.